AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.17/2023/SP/TS** **Date: 05-05-2023**

ఆత్మీయులైన జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులకు,

సాయిరాం!

జిల్లా యంత్రాంగానికి అన్నిరకాలుగా తోడ్పడడానికి స్వామి అనుగ్రహంతో మరియు అఖిల భారత అధ్యక్షుల వారి సూచన, అనుమతితో జిల్లా ఇంచార్జీలుగా నియమించడానికి నిర్ణయించడమైనది. గతములో (**Cir.No.24/2022/SP/TS Date: 12-07-2022**) ప్రకారము జిల్లా ఇంచార్జీలను నిర్ణయించడమైనది.

ఈ జిల్లాలలో మహబూబాబాద్‌కు జిల్లా ఇంచార్జీగా ఉన్న శ్రీ రేగళ్ల అనిల్ కుమార్ గారి స్థానంలో శ్రీ పి.కృష్ణ ప్రసాద్ గారు (మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా) గారు, మరియు ఆదిలాబాద్ జిల్లాకు ఇంచార్జీగా ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యం బెహెరా గారి స్థానంలో శ్రీ ఏ.లక్ష్మీనారాయణ (రాష్ట్ర ట్రైబల్ కార్యకలాపాల ఇంచార్జ్) గారు బాధ్యతలు నిర్వహిస్తారు.

1) పి. కృష్ణ ప్రసాద్ (మొబైల్: **98480 40860**)
2) ఏ. లక్ష్మీనారాయణ (మొబైల్: **79816 71993**)

## జిల్లా ఇంచార్జీ విధులు, బాధ్యతలు :

1) జిల్లాలో సంస్థను పటిష్టం చేయుటకు, వ్యాప్తి చేయుటకు జిల్లా ఇంచార్జీ, సంబంధిత జిల్లా/కార్య నిర్వాహక అధ్యక్షునితో కలసి పని జేస్తారు.
2) జిల్లాలో అన్ని పరిపాలన విషయాలు ఎప్పటిలాగే, జిల్లా/కార్య నిర్వాహక అధ్యక్షులు మాత్రమే చూస్తారు. పరిపాలన విషయాల్లో జిల్లా ఇంచార్జీ జోక్యం చేసుకోరు.
3) మౌలిక కార్యక్రమాలైన భజన, నగరసంకీర్తన, బాలవికాస్, నారాయణసేవ, సత్సంగం అన్ని సమితిలలో తప్పకుండా నిర్వహింపబడేలా, భజనకు, నగరసంకీర్తనకు,

బాలవికాస్ కు, అన్ని కార్యక్రమాలకు హాజరయ్యే వారి సంఖ్య గణనీయంగా పెరిగే అనుకూల వాతావరణాన్ని కల్పించే విధంగా ఉత్సాహ ప్రోత్సాహములు అందిస్తారు.

4) జిల్లా ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించబడిన రాష్ట్ర సమన్వయ కర్త లేదా రాష్ట్ర ఆక్టివిటీ ఇంఛార్జి కేవలం ఈ బాధ్యతకే పరిమితం కాక, రాష్ట్ర సమన్వయ కర్తగా లేదా రాష్ట్ర ఆక్టివిటీ ఇంచార్జిగా తమ బాధ్యతలు యథావిధిగా నిర్వహిస్తారు.

5) భగవానుని దివ్య నామముతో వెలసి, మన స్వీయ పరివర్తనకు ఉపయుక్తముగా స్వామివారిచే దయతో స్థాపింపబడిన సంస్థను పటిష్ఠం చేయుట, ఎల్లరూ సంస్థలో చేరి ఆధ్యాత్మికకోన్నతి సాధించుటకు స్ఫూర్తి కలిగించుట ప్రధాన కర్తవ్యమని అందరం సదా గుర్తుంచుకోవాలి.

6) జిల్లాలో ప్రతినెల నిర్వహింపబడు జిల్లా సమావేశంలో జిల్లా ఇంచార్జి పాల్గొనవలెను.

అందరం కలసి మెలసి ప్రేమతో శ్రీవారి దివ్యపథంలో పయనించిన, స్వామివారి అనంత ఆశీస్సులు మనందరిపై వర్షింపజేస్తారు. మిగతా జిల్లాల ఇంచార్జులు యథాతథముగా పనిచేస్తారు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్